విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 23, జూన్ 2025 | 8 పేజీలు

భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాడే పార్టీ సిపిఐ

- వార్త మెయిన్‌లో

సిపిఐ వందేళ్ళ చరిత్ర అజరామరం

- సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా రుయా హాస్పిటల్‌లో మొక్కలు నాటిన సిపిఐ నాయకులు
- ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: సిపిఐ వందేళ్ళ చరిత్ర అజరామర మైనదని ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం అని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతి రుయా హాస్పిటల్ లో మెడికల్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ శత వార్షికోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ అజిరామమైన చరిత్ర కలిగిన సిపిఐ త్యాగాలను, బలి దానాలను పోరాటాలను కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాల శరణ్యమని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ శత

-2లో

కల్వర్టును ఢీకొని అగ్నికి ఆహుతైన కారు

ఇద్దరు మృతి.. గడ్డకిందపల్లి జాతీయ రహదారిపై ఘటన

విశాలాంధ్ర-చంద్రగిరి: దైవ దర్శనం చేసుకుని ఆదివారం ఉదయం తమ స్వగ్రామానికి వెళుతున్న కారు కల్వర్టును ఢీకొనడంతో ఆజ్ఞకి ఆహుతి కాగా భార్య భర్త అక్కడికి అక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా గుడిపాల మండలం కుప్పిగాని పల్లి కి చెందిన ఎ.సిద్దయ్య (45) తన పుట్టినరోజు కావడంతో శనివారం సాయంత్రం తిరుమలకు వెళ్లి దైవ దర్శనానంతరం తిరిగి ఆదివారం తిరుమల నుండి తమ స్వగ్రామం కుప్పిగానిపల్లికి కారులో బయలుదేరారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ గడ్డ కిందపల్లి జాతీయ రహదారులో వెళుతుండగా అకస్మాత్తుగా ఆవు అడ్డం రావడంతో దానిని తప్పించబోయి కారు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొనడంతో ఆ దాటికి కారు అగ్నికి ఆహుతి కాగా అందులో ప్రయాణిస్తున్న ఎ.సిద్దయ్య, భార్య ఎ.జ్యోతిలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. వారి కవల పిల్లలు కుమారుడు ఎ.గిరి సాయి (12), కుమార్తె ఎ.గాయత్రి (12) రక్త గాయాలయ్యాయి. రక్త గాయాలైన పిల్లలను స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి సిద్దయ్య మామ రవి ఫిర్యాదు మేరకు ఎస్సై అనిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న కారు పూర్తిగా దగ్ధమైపోయింది.

మామిడి రైతులు అధైర్య పడొద్దు

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల: మామిడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడకుండా ఉండాలని, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. ఆదివారం దామలచెరువు మ్యాంగో నగర్ లోని మండీలు, రాంపులను నాని పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులకు సుమారు 200 కోట్లు చెల్లించేందుకు సిద్ధపడిందని,మామిడి రైతులు అధైర్య పడవద్ధన్నారు. చివరి కిలో వరకు కిలోకు 4 రూపాయలు అదనపు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించానని అందులో భాగంగానే మంత్రి దామలచెరువుకు రావడం జరిగిందని గుర్తు చేశారు. గుజ్జు పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి మరింత రేటు వచ్చే విధంగా

-2లో

కల్తీ కలత

కనుచూపుమేరలో కనిపించని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో కల్తీ నూనె, పప్పులు అధిక మొత్తంలో వినియోగం జరుగుతన్నదని మండల ప్రజలు తెలియజేస్తున్నారు. శని వారం సంతలో అయితే ఏ వస్తువు తీసు కున్న కల్తీ నే ఉన్నదని వాపోతున్నారు. ఈమండలానికి సమీపంలోని తమిళనాడు రాష్ట్రానికి చెందిన గుడియాత్తం ప్యార్నం బట్టు, ఆంబూరు, వేలూరు తదితర ప్రదే శాల నుండి ఆవు కళేబరాలతో తయారుచేసి నటువంటి నూనెలతో మండల కేంద్రంలోని కొన్ని హెూటళ్ళల్లో, తోపుడుబండ్లపై విక్రయించే చికెన్ పకోడా, ఫిష్ పకోడా, బీఫ్ పకోడాలలో వాడుతున్నట్లు తెలుస్తుంది. అదే కాకుండా మండల కేంద్రంలోని కోడి, చేపలు, పొట్టేలు మాంసం విక్రయ దారులు విక్రయించగా మిగిలిన మాంసాన్ని ఫ్రిడ్జ్‌లో నిల్వచేసి మరుసటి రోజు కూడా విక్రయిస్తు న్నట్లు తెలుస్తున్నది. ఇటువంటి మాంసాన్ని తిని కొందరు అస్వస్థతకు గురి అయినట్లు తెలిసినది. ఏ రోజుకు ఆ రోజు ప్రభుత్వం వారు వాటిని గుర్తించి ప్రభుత్వం యొక్క సీల్ వేయాల్సిన అవసరం ఉన్నది. అదే విధంగా మండల కేంద్రంలో అనేక ప్రదే శాలలో ఆవు మాంసాన్ని విక్రయిస్తున్నారు. విక్రయిస్తున్న మాంసం మంచిదేనా కాదా అనే విషయాన్ని దృవీకరించవలసిన అవస రం సంబంధిత అధికారులకు ఉన్నది. ఆవు మాంసం విక్రయించడానికి ప్రభుత్వం నుండి అనుమతి ఉన్నదా, లేదా అనే విష యాన్ని, విక్రయిస్తున్న

-2లో

సిపిఐ వందేళ్ళ చరిత్ర అజరామరం

(మొదటి పేజీ తరువాయి) వార్షికోత్సవాల సందర్భంగా అన్ని శాఖలలో ప్రకృతిని కాపాడుట కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి. నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎన్‌డి రవి, మెడికల్ యూనియన్ నాయకులు మహేంద్ర, కిషోర్ పురుషోత్తం, సునీల్, మేన, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులు అధైర్యపడొద్దు

(మొదటి పేజీ తరువాయి) ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ర్యాంపుల వద్ద ప్రత్యేక బృందాలను నియమించి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ, ఏపీఎం, ఇతర అధికారులను మ్యాంగో నగర్ లోనే ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కల్తీ కలత

(మొదటి పేజీ తరువాయి) మాంసం మంచిదా కాదా అనే విషయాన్ని సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్లు ధ్రువీకరించవలసిన ఉండగా వీరు కనుచూపుమేరలో కనిపించడం లేదని, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ మండలంలో తనిఖీలు జరిపినా మామూళ్లకు అలవాటు పడ్డ వీరు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ఈ మండలం పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మండలంలోని వినియోగదారులు తెలియజేస్తున్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని శెంగుంద వీధిలో ఉన్న శ్రీ సాయిరాం హాస్పిటల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాజస్థాన్ ఔషధాలయం (ఆయుర్వేద) ప్రైవేట్ లిమిటెడ్, ముంబయి వారి సహకారంతో డాక్టర్ ఇరుగు తనూష ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో 100 మందికి పైగా రోగులకు ఆయుర్వేద పద్ధతిలో సంపూర్ణ వైద్య సలహాలు, చికిత్సలు అందించగా, ముఖ్యంగా కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము, మెడ నొప్పులు, ఆస్తమా వారికి ప్రత్యేక చికిత్సలు నిర్వహించారు. మద్యపానం అధికంగా బానిసైనవారికి సురారీ చూర్ణం గతంలో అనేక సార్లు ఇచ్చారు వారు తిరిగి మద్యం ముట్టుకోలేదు. ఈ క్యాంపు నందు కూడా సురారీ చూర్ణాన్ని అనేక మందికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.30,000 విలువైన ఆయుర్వేద మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ఔషధాలయ ప్రతినిధులు రియాజ్ అలీ, వెంకటేశ్వర్లు, అలాగే శ్రీ సాయిరాం హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రజల నుండి ఈ శిబిరానికి భారీ స్పందన లభించగా, ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు.

పలమనేరు బాలాజీకి సడ్లపల్లె కథా పురస్కారం

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక కవి, రచయిత పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ తన ఏకలవ్య కాలనీ కథా సంపుటికి నేడు హిందూపురంలో జరిగిన సభలో తపన సాహిత్య వేదిక నుండి సడ్లపల్లె కథా పురస్కారాన్ని అందుకున్నారు. ఎరుకల జన జీవితాలను, వారి గుండె చప్పుళ్లను, కన్నీళ్లను, ఆత్మగౌరవ పోరాటాలను ఏకలవ్య కాలనీ కథల ద్వారా ప్రపంచానికి కళ్లకు కట్టినట్టుగా రచయిత తెలియ చెప్పారని అందుకే ఈ కథా సంపుటికి బహుజన సాహిత్య పురస్కారం, గీతాంజలి స్మారక పురస్కారం, కెనడా తెలుగు తల్లి పురస్కారం, సడ్లపల్లె కథా పురస్కారం లభించాయని సమీక్షకులు సహ ఆచార్య జి.యమునా రాణి అన్నారు. ఇన్నేళ్ల తెలుగు సాహిత్యంలో తొలి ఎరుకల కథా సంపుటిగా ఏకలవ్య కాలనీ ఒక మలుపు అని ఆమె అన్నారు. తెలుగు సాహిత్యంలో ఎరుకల జన జీవితాలను చిత్రీకరించిన తొలి రచయిత పలమనేరు బాలాజీ అని వక్తలు ప్రశంసించారు. తన రచనలకు , తెలుగు సాహిత్య రంగంలో మూడు దశాబ్దాలకు పైగా చేస్తున్న కృషికిగాను పలమనేరు బాలాజీ రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు భాషా పురస్కారాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నాడు. కథ, కవిత, నవల ప్రక్రియలలో స్మైల్ పురస్కారం, కందుకూరి వీరేశలింగం పంతులు స్మారక పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, నూతలపాటి గంగాధరం పురస్కారం, మాడభూషి రంగాచార్య స్మారకపురస్కారాలను, హోసూరు ఉగాది పురస్కారాలను అందుకున్నారు. పురస్కార గ్రహీత పలమనేరు బాలాజీని పలువురు రచయితలు సాహితీవేత్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథా రచయితలు సడ్లపల్లి చిదంబర రెడ్డి, శశికళ, శాంతి నారాయణ, స్వర్ణ కిలారి, ఈశ్వర రెడ్డి, డాక్టర్ ఎం ప్రగతి, చాంద్ భాషా, కైమలి, గండికోట వారిజ, హిందూపురం డి.ఎస్.పి. కె.వి మహేష్, ప్రముఖ వైద్యానిపుణులు డాక్టర్ ఎనమదల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ శవరాజకీయాలకు మరొకరు బలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాజకీయాలకు సింగయ్య బలయ్యాడని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేషారావు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జులాయిగా తిరుగుతూ బెట్టింగ్ తక్ష నష్టపోయి అప్పుల పాలై సంవత్సరం క్రితం ఆత్మహత్య చేసుకున్న ఓ అక్రమార్కుడి చావును రాజకీయంగా ఉపయోగకోవాలన్న దురుద్దేశ్యంతో పల్నాడుకు వచ్చి ఇద్దరి మరణానికి కారణమై తన క్రూత్వాన్ని చూపించుకున్నాడన్నారు. తన కారు కింద పడికొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని కనీసం దిగి అతన్ని ఆస్పత్రికి పంపే ప్రయత్నం చేయకపోవడం జగన్ మనస్తత్వాన్ని చాటుతోందన్నారు. సింగయ్య మతికి కారణమైన జగన్‌రెడ్డిపై హత్యానేను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు చిన్నారెడ్డి, పేట బాలాలరెడ్డి, మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్, ఎంఎర్‌టరడ్డి, అంకయ్య గౌడ్, భాస్కర్రెడ్, హరి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంస్థ ప్రచార కార్యదర్శిగా నారాయణ శెట్టి

విశాలాంధ్ర-పలమనేరు: జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ పలమనేర్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శిగా మారేడుపల్లి గ్రామానికి చెందిన నారాయణశెట్టిని ఎన్నిక చేసినట్టు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం తెలిపారు. అందులో భాగంగా ఆది వారం పలమనేర్ పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు డివిజన్ కార్యదర్శి మణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి పులికంటి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పార్థసారథి, రత్నమ్మ, సూర శ్రీనివాసులు, సాంబశివ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి జిల్లా, స్థాయిలో ప్రజా సమస్యలపై మానవ హక్కుల సంస్థ నిరంతరం రాజీ లేని పోరాటాలు చేసి పరిష్కారానికి కృషి చేస్తున్నదని గుర్తు చేశారు. అందులో భాగంగా యువకులు, మేధావులు, సమాజం పట్ల మంచి పట్టున్న వ్యక్తులు మానవ హక్కుల సంస్థ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 300 ప్రజా సమస్యలు, పరిష్కారం 30 మంది భార్య భర్తలకు కౌన్సిలింగ్ ద్వారా కలపడం ,పోరాటం ద్వారా కార్మిక సమస్యలను పరిష్కరించి ప్రజలు మున్ననులు పొందామన్నారు. నూతనంగా ఎంపికైన ప్రచార కార్యదర్శి నారాయణ శెట్టి మాట్లాడుతూ మానవ హక్కుల సంస్థ తనపై ఎంతో నమ్మకముతో ప్రచార కార్యదర్శి పదవిని అప్పగించారని అదే నమ్మకముతో ఎక్కడ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, సంస్థ కట్టుబాట్లకు లోబడి ఎటువంటి పారితోషకాలు ఆశించకుండా తన సొంత పనులను సైతం పక్కనపెట్టి నిస్వార్ధముతో ప్రజలకు సేవ చేయడానికి ముందుంటానని ధీమా వ్యక్తం చేశారు. తనను ప్రచార కార్యదర్శిగా ఎంపిక చేసిన మానవ హక్కుల సంస్థ బృందానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూదేవి, అన్నపూర్ణ, శ్రీదేవి, రక్షిత, అనసూయ, ఆనంద, శివకుమార్, సర్దార్, అమానుల్లా, గుర్రం సుబ్రహ్మణ్యం తో పాటు 30 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీపురం పంచాయతీ సిబ్బందిపై దాడికి యత్నం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ సిబ్బందిపై ఆదివారం ఉదయం దాడికి యత్నం చోటుచేసుకుంది.శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ కూడలి నుంచి తుమ్మలగుంటకు వెళ్లే ప్రధాన రహదారిపై కొంతకాలంగా తోపుడు బండ్లపై వ్యాపారం జరుగుతోంది. వీటి వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడమే కాక, చిన్నపాటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ మార్గంలో వీఐపిలు, జిల్లా కలెక్టర్ తరచుగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో పై విషయాన్ని ఉన్నతాధికారులు గమనించారు. ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది ఆదివారం ఉదయం వ్యాపారులను తొలగించేందుకు వెళ్లగా, వ్యాపారులు గుంపులుగా చేరి సిబ్బందిపై దాడికి యత్నించారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

కావమ్మ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని గాంధీవీధి కావమ్మ సంధులో వెలసిన శ్రీకావమ్మ మారయ్య, శ్రీరామ మందిరం నాలుగవ వార్షికోత్సవం పురస్కరించుకుని కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ జూలై 4, 5, 6వ తేదీలలో వార్షికోత్సవాలను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ రవికుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ సభ్యుడు వడకలూరు మస్తానయ్య, కమిటీ సభ్యులు నెల్లూరు కన్నయ్య, జగదీష్, కాట్రపల్లి చంద్రశేఖర్, గాంధీ, నెల్లూరు శివప్రసాద్ వెంకటేశ్వర్లు, శరవణ కుమార్, సతీష్, మోహనకృష్ణ, కమలాకర్, ఆర్ముగం, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి గోవిందదామం పనులను పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గోవింద ధామం పనులను ఎంఎల్ఏ పులివర్తి నాని ఆదివారం గోవింద ధామం కమిటీ సభ్యులు తో కలిసి పరిశీలించారు. జరుగుతున్న పనుల్లో నాణ్యతను పరిశీలించి ఆయన సంతృప్తిని వ్యక్తం చేసారు. కమిటీ సభ్యులతో గోవిందదామంలో కలియదిరిగిన ఎమ్మెల్యే గుత్తేదారుకి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో ఏర్పడే సమస్యలు అధిగమించండి

విశాలాంధ్ర-చంద్రగిరి: రోడ్డు విస్తరణలో భాగంగా ఏర్పడే పలు సమస్యలును అధిగమించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తులు చేశారు. విస్తరణ పనుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని, ముఖ్యంగా మలుపుల వద్ద మరియు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పలువురు అభిప్రాయపడు తున్నారు. నేరుగా వెళ్లి డివైడర్‌ను ఢీకొనే సంఘటనలు అధికంగా జరుగుతున్నాయని, దీనిని రోడ్డు విస్తరణలో తప్పిదంగా పలువురి అభిప్రాయం. ఈ రహదారిలో గతంలో అనేక కారు ప్రమాదాలు జరిగాయని, కొన్ని సందర్భాల్లో కుటుంబాలు మొత్తం అగ్నికి ఆహుతి అయిన సంఘటనలు స్థానికులు గుర్తు చేసారు. ముఖ్యంగా మలుపుల వద్ద, వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. వేగం నియంత్రించడం, రోడ్డు పరిస్థితులను గమనించడం వంటివి ముఖ్యంగా పాటించాలంటున్నారు. రోడ్డు విస్తరణ అధికారులు మరోసారి ఈ రహదారిని పూర్తిగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డును తిరిగి తనిఖీ చేసి, అవసరమైన మార్పులు చేయడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు అధికారులు మరియు రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పలు సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్

- సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు మండల పరిధిలోని విందూరు కండ్రిగ గ్రామంలో శాఖ మహా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో డప్పు కళాకారులకు వెంటనే పింఛన్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు

విశాలాంధ్ర-చంద్రగిరి: రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ విజయవంతంగా చేసినటువంటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చంద్రగిరి నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం చంద్రగిరి నియోజకవర్గంలోని ఉపాధ్యాయ సంఘుల నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జగదీష్, సురేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది ఉపాధ్యాయులు కోరుకున్న స్థానాలకి బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన అన్ని విషయాలని ఉపాధ్యాయ సంఘాలతో పలుమార్లు చర్చించి బదిలీల ప్రక్రియని పారదర్శకంగా విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కొన్ని అంశాల్ని జనవరి సంక్రాంతి పండుగకి నారావారి పల్లి కి వచ్చిన సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని చొరవతో తెలియజేశామన్నారు. ఆ సూచనలను (అంశాలను) పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయుల బదిలీల జీవో జారీ చేసి, అత్యంత పారదర్శకంగా బదిలీల ప్రక్రియ పూర్తి చేసినందుకు ఉపాధ్యాయులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు జగదీష్, హరికృష్ణ, రామిరెడ్డి, నాధముని, రూపకుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, టి.పీ.నాగరాజ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలం కాట్రపల్లిలో ఆదివారం శ్రీకాళహస్తికి చెందిన ఎ ంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 200మంది పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సంద్రర్భంగా ఎంజీఎం ఆస్పత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి, పరిసర మండలాలకు చెందిన ప్రజలకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటూ అన్ని రకాల వైద్యసేవలు అందిస్తార న్నారు. ఎన్టీర్ వైద్యసేవ, అన్ని రకాల ఇన్సూరెన్సు తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రమరెడ్డి పాలెం చెరువు ఆక్రమణను తొలగించిన రైతు సంఘం

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీకి చెందిన ఎర్రమరెడ్డి పాలెం గ్రామ లెక్క దాఖలా లో 141 సర్వే నెంబర్ లో సుమారు 50 ఎకరాలు చెరువు కలదు. దీనిలో మునక 10 ఎకరాల 58 సెంట్లు. ఈ మునక ప్రాంతంలో లక్ష్మీనగర్ కాలనీ వాసులు కొంతమంది కలిసి స్థలమాక్రమించి గుడి కట్టారు. అంతవరకు ఇరువురికి సమ్మతమే. గుడి పేరు చెప్పి కళ్యాణ మండపం కట్టడానికి లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రమేష్ సి.ఆర్.ఎస్ లో పనిచేసే అంకయ్య గత ఆరు నెలలుగా క్రమంగా చెరువును పూడ్చుకుంటూ కొద్ది కొద్దిగా ఆక్రమించుకుంటూ సుమారు అర్ధ ఎకరా చెరువు మునక స్థలమును ఆక్రమించేశారు. మట్టి తోలేటప్పుడు ఎర్రమరెడ్డి పాలెం గ్రామ రైతులు అడ్డుకున్న కూడా వాళ్లు లెక్క చేయలేదు. రాత్రుల్లోనే చెరువు పూడ్చేశారు. చెరువు ఆక్రమణ దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హేమలత అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెరువులపై తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఆక్రమిస్తుండడం గమనార్హం. ఇటువంటి చెరువు ఆక్రమణలు, కబ్జాలు ఎక్కడ జరిగిన కూడా రైతు సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మొన్నటికి మొన్న తిరుపతి రూరల్ కు చెందిన ఓటేరు చెరువును తెలుగుదేశం నాయకుడు ఆక్రమించిన విషయం అందరికీ తెలుసు చెరువుల్ని కాపాడకపోతే రేపు గ్రామస్తులకు త్రాగడానికి నీరు మానవాళికి ఆహారం అందించే రైతన్న బ్రతుకు దుర్భరమవుతుంది. నీరే జీవనాధారం అలాంటి నీరు కలిగి నిండు కుండలా ఉన్న చెరువుల్ని పూడ్చుకుంటూ వెళ్తే భవిష్యత్తులో జనం ఎవరు నివసించడం సాధ్యం కాదు. ఎర్రమరెడ్డి పాలెం గ్రామ చెరువు భూమిని మట్టితోలి పూడుస్తున్నారని రేణిగుంట మండల తాసిల్దార్ కు, జిల్లా కలెక్టర్ కు స్పందన లో, ఇరిగేషన్ చుట్టూ తిరిగి ఎన్ని అర్జీలు పెట్టుకున్న ఫలితం శూన్యం. ఇటువంటి పరిస్థితుల్లో ఆక్రమణ దారులను అడ్డుకొని కంచెను, మట్టిని తొలగించడానికి రైతులు సిద్ధపడ్డారు అన్నారు. వారికి అండగా రైతు సంఘం ఉన్నదని చెరువులు కబ్జా చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ సిబ్బంది ఆక్రమణన్ని తొలగిస్తుంటే పోలీసుల్ని పంపించడం క్షమించరాని విషయమని ఆమె అన్నారు. ఎవరు వచ్చి చూసిన కంటికి కనిపించేది చెరువు ఆక్రమణ జరిగిందన్న విషయం అర్థమవుతుంది. రేణిగుంట మండల తాసిల్దార్ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి వచ్చినా కూడా చెరువు ఆక్రమణ జరిగింది వాస్తవమే కానీ, ఇది నా పరిధిలో లేదని వెళ్ళిపోయారు. రేణిగుంట సి.ఐ వచ్చి ఒక్క రోజు సమయం ఇవ్వండి సర్వే చేయిస్తానని చెప్పారు. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రేణిగుంట మండలంలో ఉండే చెరువులను, కాలువలను, అనాధీనం భూములను సర్వే చేసి, ఆక్రమణదారులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం కూటమీ ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మేమే ప్రజల కోసం రైతుల కోసం అండగా నిలబడి ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు. ఈ ఒక్క చేరువే కాదు ఇంకా కుర్ర కాలువ, తూకివాకం చెరువులన్నీ కూడా రక్షిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రమరెడ్డిపాలెం గ్రామ రైతుసంఘం నాయకులు జి. చంద్ర ,డక్కా రమణ, పాలమాకుల సుధాకర్, ఎన్. రమణయ్య, పులిగోరు వెంకటస్వామి, ఎన్.రాధాకృష్ణ, పి.సుబ్రహ్మణ్యం, ఏ.కృష్ణ, కే.మోహన తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయునికి వీడ్కోలు సభ

విశాలాంధ్ర-తడ: పాముల మిట్ట గ్రామంలో ఎనిమిది ఏండ్లు పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉస్మాన్ భాష ప్రధానోపాధ్యాయుడిని ఆదివారం పాములు మిట్ట గ్రామ పెద్దలు ఎస్ఎంసి కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా గౌరవ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు హాజరయ్యి ప్రసంగిస్తూ ప్రధానోపాధ్యాయులు గా పాఠశాల అభివృద్ధికై ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం రెడ్డి, మునిరాజారెడ్డి, చిరంజీవి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మునిరాజా వైస్ చైర్మన్ వెంకటలక్ష్మి పాల్గొని ప్రత్యేకంగా సన్మానించారు. మరిన్ని విజయాలను ఆకాంక్షిస్తూ రాబోయే రోజుల్లో మంచి సేవలను ఇతర పాఠశాలలో కూడా అందించాలని తెలియజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ మునిరాజా మాట్లాడుతూ ప్రతి ఏదాది ఈ పాఠశాల నుండి క్రమం తప్పకుండా వివిధ ప్రాంతాల్లో గురుకుల, మోడల్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందేలా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చారని పేర్కొన్నారు. పాఠశాల ను పేరెంట్స్ కమిటీ సహకారం తో అందంగా రంగులు చిత్రాలతో తీర్చి దిద్ది నందుకు తల్లి దండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ భాష మాట్లాడుతూ పాముల మిట్ట విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజల సహకారం మరువలేనిది తెలిపారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా యోగాంధ్ర

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక చంద్రగిరిలో ఉన్న శ్రీచైతన్య స్కూల్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య విద్యార్థులు చంద్రగిరి కోట మరియు పాఠశాలలోనూ యోగాసనాలు వేయడం జరిగింది. యోగాంధ్రలో భాగంగా యోగాసనాలు వేసి యోగా విశిష్టతను తెలియ జేసిన విద్యార్థులను ఎంజిఎం సురేష్ అభినందించారు. యోగా వల్ల శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక సాధన, శాంతి, క్రమశిక్షణ అలవడుతుందని ఈ భావనలు వ్యక్తిని మహోన్నత స్థానానికి చేరుస్తాయని ప్రతివిద్యార్థి యోగ అలవరచుకోవాలని ప్రిన్స్ పాల్ జమీల్ భాషా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డీన్ పురుషోత్తమ్, ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి, మీనా ప్రీప్రైమరీ ఇంచార్జ్ రత్న ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లూరు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పనబాక గంగరాజు



విశాలాంధ్ర-నాయుడుపేట: నెల్లూరు బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడకు చెందిన పనబాక గంగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

ప్రత్యేక ప్రణాళికతోనే బ్రాహ్మణ కాలువను అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలంలోని రావిళ్లవారిపల్లి పంచాయతీ బ్రాహ్మణ కాలవ, బ్రాహ్మణ కాలువ హరిజనవాడ గ్రామాలు వరద నీటికి ముంపు కాకుండా ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్(నాని) అన్నారు. ఆదివారం బ్రాహ్మణ కాలవ గ్రామంలో సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కాలువ గ్రామంలో సాగు నీటి కాలువ ఆక్రమణలకు గురై పూర్తిగా పూడిపోవడంతో వరదనీరు బయటకు పోలేక వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపించేలా రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నది. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పాటు స్థానిక రైతులతో చర్చించి శాశ్వత పరిష్కారానికి అధికారులకు సూచనలు ఇచ్చారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.35 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ. 65 లక్షల రూపాయలతో వ్యవసాయ నీటిపారుదల కాలువ నిర్మాణానికి అంచనాలు తయారు చేసినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి కాలువ పరంబోకు స్థలాన్ని గుర్తించాలని తహసిల్దార్ వెంకటరమణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేకల తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేశవ నాయుడు, జనార్ధన్ చౌదరి, రావిళ్ళ గిరినాయుడు, ఎం.చిన్నబాబు, చిట్టిబాబు నాయుడు, ఈతమాకుల ఉమాపతి నాయుడు, ఆర్.నీలకంఠ చౌదరి, జయ చంద్రనాయుడు, పాలపర్తి సునీల్ యాదవ్, బాదురు ధనుంజయులు, తాహసిల్దార్ కే.వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరమ్మ, డిఈలు జి.మురళి, పి.వెంకటేశ్వర ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ ఎత్తి రాజులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

ఆరు ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం

విశాలాంధ్ర-తిరుపతి: భాకరాపేట-కళ్యాణీ అటవీ ప్రాంతంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, ఆరు ఎర్రచందనం దుంగలతో పాటు, ఒక మోటారు సైకిల్‌ను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ, పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జె.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ కే.మహేశ్వరనాయుడు టీమ్ శనివారం రాత్రి స్థానిక ఎఫ్బీఓ సి.రవితో కలసి నాగపట్ల ఫారెస్టు బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. ఆదివారం ఉదయం భాకరాపేట-కళ్యాణీ అటవీ మార్గంలో ఒక మోటారు సైకిల్‌తో పాటు, ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వీరిని సమీపించడంతో పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిని పట్టుకుని చుట్టుపక్కల పరిశీలించగా, ఆరు ఎర్రచందనం దుంగలు లభించాయి వారిలో ఒకరు నెల్లూరు జిల్లా, మరొకరు తమిళనాడుకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహ తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'వైయస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం'

పుస్తక ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ

విశాలాంధ్ర-పలమనేరు: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ రూపొందించిన పుస్తకాన్ని పలమనేరు పార్టీ కార్యాలయంలో పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారని వైయస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం అని ప్రశ్నించారు. వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించిందని చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైందన్నారు. ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోందని వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతాం అని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని, చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ అనుబంధం విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతి ఎంపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పవిత్రమైన తిరుపతి పార్లమెంటు సభ్యులుగా ప్రజా సేవ చేస్తున్న డాక్టర్ మద్దిల గురుమూర్తి పుట్టినరోజు వేడుకలును ఆదివారం మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి మండల పార్టీ కన్వీనర్ మణి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వేలూరు రాకేష్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశంలో సామాన్య ప్రయాణికుల దీని దృష్టిలో పెట్టుకొని ఎక్స్ ప్రెస్ రైళ్లలో జనరల్ కోచింగ్ పెంచాలని తిరుపతి ఎంపీ పోరాటం ఎట్టకేలకు ఫలించాయన్నారు. ఎక్స్ ప్రెస్ రైలు మరో రెండు జనరల్ కోచింగ్ పెంచాలని రైల్వే బడ్జెట్ చర్చ లో భాగంగా డిమాండ్ చేయడమే కాకుండా రైల్వే శాఖకు గురుమూర్తి వినతిపత్రం కూడా సమర్పించడం జరిగిందన్నారు. ఎంపీ గురుమూర్తి కృషి అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్స్ ప్రెస్ రైళ్లు జనరల్ కోచింగ్ ప్రయాణికులు రద్దీని దృష్టిలో పెట్టుకొని సానుకూలంగా ఆలోచించిందన్నారు. రైల్వే బడ్జెట్ పై జరిగిన చర్చలలో భాగంగా జర్నలిస్ట్ లకు సీనియర్ సిటిజన్స్ కోవిడ్ లో ఎత్తేసిన రాయితీలను పునరుద్ధించాలని ఆయన కోరారన్నారు. అనంతరం. మణినాయుడు మాట్లాడుతూ తిరుపతి ఎంపీగా తెలుగు రాష్ట్రాల దృష్టి తన వైపు తిప్పుకునే పరిపాల చేయడం హర్షదాయకమన్నారు ఏడాదికాలంగా నిత్యం ప్రజా సమస్యలపై ఎంపీ గురుమూర్తి పనిచేస్తున్నారు. అందుకే తాజాగా రైజ్ సర్వేలో తిరుపతి ఎంపీ గురుమూర్తి ఏడో స్థానంలో నిలిచారని కొనియాడారు. తిరుపతి పట్టణంలో రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం రాష్ట్ర నాయకులు. తన పార్లమెంటు పరిధిలో తక్కువ కాలంలో ఎక్కువ ప్రాజెక్టు సాధించిన ఘనత అందరూ మన్ననలు లో పొందుకున్నారని ఆయన చేసిన సేవలపై కొరియాడారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండు ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జొన్న గడ్డల గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య, ప్రసాద్ పాల్, కత్తి సురేష్, దేవతా సంజీవయ్య, బొర్ర మాధవ రెడ్డి,యువకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు పేదలకి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

జాతీయ రహదారిపై పనులు పరిశీలించిన పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై జరుగుతున్న అభివృద్ధి పనులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదివారం పరిశీలించారు. తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం జంక్షన్‌లో నేషనల్ హైవే అధికారులు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే, పనులు కొనసాగుతున్న సమయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండ చూడాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

పలు మండలాల్లో పర్యటించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-చౌడేపల్లి : పుంగనూరు నియోజకవర్గంలోని, సదుం, సోమల,చౌడేపల్లి, పుంగనూరు మండలాల్లో ఆదివారం మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుగా మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం ఆయన మండలాల్లోని నాయకులతో సమావేశమై రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సూచించారు. పుదిపట్ల పంచాయతీలో తిరుమనపల్లి శివశంకర్ నివాసం నందు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పుంగనూరు మున్సిపాలిటీలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో దాదాపు 75 శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు జగన్మోహన్ రెడ్డి వెళుతుంటే వైసీపీ నాయకులను కూటమి ప్రభుత్వం వేధిస్తున్నారు ఫైర్ అయ్యారు. గిట్టుబాట ధర లేకుండా రైతులు అవస్థలు పడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోవటం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు, మాజీ ఎంపీపీలు అంజిబాబు, రూపినమ్మ,వైస్ ఎంపీపీలు నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,మాజీ సింగల్ విండు చైర్మన్ రవిచంద్ర జగడం పద్మనాభ రెడ్డి రెడ్డి,పి.వాహ్.సి. మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ యువ నాయకుడు మిద్దింటి కిషోర్. మండలాల్లోని ఎంపిటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోబాటు విలువలు నేర్పాలి

విశాలాంధ్ర-పలమనేరు: విద్యార్థులకు చదువుతోబాటు విలువలు కూడా నేర్పినప్పుడు ఉన్నత వ్యక్తిత్వం అలవడుతుందని సర్వ శిక్షా అభియాన్ ఎ. పి.సి. మద్దిపట్ల వెంకట రమణ అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పైనేని తులసినాథం నాయుడు ముద్రించిన 'జ్ఞాన దీపాలు' పుస్తకాలను ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి పిల్లలకు మంచి విలువలను "నేర్పడానికి జ్ఞానదీపాలు" పుస్తకం బాగా ఉపయోగపడు తుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఉచితంగా అందించడానికి కృషి చేస్తున్న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప అభినందనీయులన్నారు. ఈ కార్యక్ర మంలో జయప్రకాష్ నాయుడు, పైనేని మురళి, మధు, చాణుక్య తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి కనబడలేదా

గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లపైనే అగచాట్లు పడుతుంటే ప్రభుత్వ చర్యలు ఎక్కడ...?
వ్యవసాయ మంత్రి జిల్లాలో ఎనిమిది రూపాయలు కొనుగోలు చేయాలన్న ఎక్కడ అమలుకాని వైనం
రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మేలు చేయకపోతే ఉద్యమాలు చేపడతాం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యదర్శి

విశాలాంధ్ర- పుత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల ఆవేదన, బాధలు రోజురోజుకు తీవ్రతరమైపోతున్నాయి, మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ క్రియాశీలకకార్యదర్శి రాకేష్ కిరణ్ ఆవేదన. ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలోరైతులు కష్టాలు పడుతున్నారని, సంవత్సరం కాలం పాటు కష్టం శ్రమించి అప్పుచేసి పెట్టుబడి పెట్టి మామిడి పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేక కొనుగోలు చేసేవారు లేక అన్నదాత కన్నీరు పెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 8+4 పేరుకే చెప్పిన ఎక్కడ అమలు కాలేదని మండిపడ్డారు. పరిశ్రమ వద్ద దాదాపు మూడు కిలోమీటర్ల మేర రైతులు మామిడికాయలతో ట్రాక్టర్లలో నాలుగు రోజులుగా వేచి చూస్తున్నా ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు బడా బాబులకి ఫోన్ ద్వారా టోకెన్ సిస్టంతో పర్మినెంట్ అందిస్తున్నారు సామాన్య రైతులు కౌవులు రైతులు వారు పండించే మామిడి కాయలు గిట్టుబాటు ధర లేక ఓకే ఎత్తయితే మరోపక్క రైతులు మామిడి ఫ్యాక్టరీలు వద్ద ఆగసాట్లు పడుతున్నారు ఇకనైనా రైతులకి న్యాయం జరగకపోతే ఫ్యాక్టరీల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు

వైకాపాలో నూతన కమిటీ సభ్యులుగా ఎంపిక

విశాలాంధ్ర- వెదురుకుప్పం: మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోని యువతకు పార్టీ అధిష్టానం నూతన పదవులు కట్టబెట్టింది. ఈ క్రమంలో నల్లవెంగన పల్లి పంచాయితీ బాలకృష్ణ పురం కు చెందిన గణపతి రెడ్డి ని మండల యువజన కమిటీ అధ్యక్షుడిగా,అలాగే గంటావారి పల్లికి చెందిన హేమశేఖర్ రెడ్డి ని ఆర్టీఐ విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, కొమరగుంట పంచాయితీ బందార్ల పల్లికి చెందిన జగదీష్ రెడ్డి ని విద్యార్థి విభాగం కమిటీ అధ్యక్షుడు గా జగదీష్ రెడ్డి ని నియమిస్తూ ఆపార్టీ ఉత్తర్వులు జారీచేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పార్టీ నమ్మకం తో ఇచ్చిన పదవులు పార్టీ అభివృద్ధి చెయ్యడం లో బాధ్యత మరింత పెంచిందని అన్నారు. మాకు పదవులు అందించి బాధ్యతలు అప్పగించిన మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి,జీడి నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు కృపాలక్ష్మి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని పలువురు వైకాపా నేతలు వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సచివాలయ ఉద్యోగుల బదిలీలలో

'స్థానిక నిబంధన'ను తొలగించాలి

ఏపీఎన్జీజీవో సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో, "మండలాన్ని యూనిట్‌గా తీసుకుని అదే మండలంలో పని చేయకుండా చేసిన నిబంధన"ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ ఎన్జీజీవో సంఘం పలమనేరు తాలూకా అధ్యక్షుడు ఆనందబాబు, కార్యదర్శి జయమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నిబంధన కారణంగా పలువురు చిరుద్యోగులు, మరీ ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వారు సుదూర ప్రాంతాలకు బదిలీ అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ విభాగం ఉద్యోగులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్న వేళ ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, సంఘ నాయకులు హైదర్, దాము తదితరులు పాల్గొన్నారు.

భూమి తగాదాలు తీరేదెలా?

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయితీ శెట్టిపల్లికి చెందిన రమాదేవి, లక్కనపల్లి పంచాయతీ చిక్కనపల్లి గ్రామానికి చెందిన రెండెకరాల 72 సెంట్ల డీకేటి భూమి తనదని ఆ భూమిని తెలుగుదేశం నాయకుడు నాగరాజు నాయుడు ద్వారా వేరే వాళ్ళు స్వాధీనం చేసుకున్నారని, సంబంధిత భూమి ఐదు సంవత్సరాలకు పూర్వం పాస్ బుక్కు డి పట్టా వన్ బి తమ పేరు పైన ఉన్నదని, ఈ భూమిని తమకు అప్పగించాల్సిందిగా ప్రసార మాధ్యమాల్లో వ్యక్తపరచడం జరిగినది. దీనికి ప్రతిగా శుక్రవారం చిక్కనపల్లి గ్రామం లక్కనపల్లి పంచాయతీకి చెందిన మునస్వామి ఆయన భార్య భారతి మండల కేంద్రంలోని శేషాద్రి స్వామి గుడి వద్ద తమ గ్రామ పెద్దలు రైతులతో సమావేశమై,సంబంధిత భూమి తమ తాతల కాలం నుండి తమ ఆధీనంలోనే ఉందని,పట్టా పాస్ పుస్తకాలు కూడా తమపైనే ఉన్నవని, మేము ఎస్టి కులానికి చెందిన వారమని, ఆ ప్రదేశంలో 40 సంవత్సరాల నుండి షెడ్డును నిర్మించుకొని కాపురం కూడా ఉంటున్నామని, గత హయాంలో ఉన్నటువంటి పార్టీ నాయకులను అడ్డం పెట్టుకొని ఆ నాయకుల అండదండలతో రమాదేవి దొంగ పట్టాలను సృష్టించి ఐదు సంవత్సరాలు తమని ఇబ్బంది పెట్టిందని,ఈ విషయమై తమ పంచాయితీకి చెందిన ప్రజలే కాక బేలుపల్లి పంచాయతీకి చెందిన నాయకులు ప్రజలు కూడా అది తమ భూమే అని నిర్ధారించడం జరిగినదని,ఇందుమూలముగా మండల తహసిల్దారు రెవెన్యూ అధికారులు తమకు పట్ట మంజూరు చేయడం జరిగినదని తెలియజేశారు. ఇందులో తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగరాజు నాయుడుకి ఎటువంటి సంబంధం లేదని ఆయన పై బురద చల్లే క్రమంలోనే రమాదేవి ప్రచారమాధ్యమాలలో ఆవేదన వ్యక్తం చేయడం జరిగినదని, ఈ సందర్భంగా తెలియజేశారు. మండలంలో ఇటువంటి సమస్యలు అనేకంగా ఉన్నాయి. ఈ సమస్యను మండల రెవెన్యూ అధికారులు ఏ విధంగా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.

బోయకొండ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలం లోని ప్రముఖ శక్తి క్షేత్రం మైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు కిటకిటలాడారు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు బోయకొండకు తరలివచ్చారు దీంతో బోయకొండ భక్త జనసంద్రమైంది. కొండ దినాన్ని పురస్కరించుకొని ఆలయంలో అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారిని అభిషేకించి విశేష అలంకరణ గావించారు. వివిధ పుష్పాలతో ఆలయాన్ని అలంకరించారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులు క్యూ లైన్ లలో అమ్మవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఆలయ ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు మౌలిక వస్తువులను సమకూర్చారు ఆలయ అధికార సిబ్బంది అర్చకులు సేవలందించారు.

రానున్నది జగన్ ప్రభుత్వమే :మాజీ ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర- పీలేరు: వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని అధికారం చేపదుతుందని పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పీలేరుకు విచ్చేసిన ఆయనకు పీలేరు లోని వైసీపీ ముఖ్య నాయకులు సంయుక్తంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా కూడా సంక్షేమాన్ని అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనకు విస్తు పోతున్నారని తమ నాయకుడు అధినేత జగన్మోహన్ రెడ్డి ఎక్కడ వెళ్లిన ఆదరణ పెరిగిపోతున్నదని, ప్రజలువేలాదిగా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని తెలిపారు.సంక్షేమానికి అభివృద్ధికి పెట్టింది పేరు వైసీపీ అని ఈ విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసునని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల సృష్టి కర్త జగన్మోహనరెడ్డి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి మరో మారు సీఎంగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి సంక్షేమ పథకాలు,అభివృద్ధి పరుగులు తీస్తోందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ కు తరలించాలి

-తెలంగాణలో నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి
-రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్. తులసిరెడ్డి డిమాండ్



విశాలాంధ్ర-వేంపల్లి: కృష్ణా నది యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ కు తరలించాలని అలాగే కృష్ణా నదిపై తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ్మ ప్రాజెక్టులను అడ్డుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి లో ఆదివారం ఆయన కృష్ణా జలాల విషయమై భౌగోళిక చిత్రపటం ద్వారా మీడియాకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన కృష్ణానది యాజమాన్య బోర్డ్ సమావేశం కానుంది అన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై రెండు అంశాలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు తరలించాలి. విభజన చట్టంలో సెక్షన్ 85, సబ్ సెక్షన్1 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల లోపల కృష్ణా నదీ యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలన్నారు. కాని 11 సంవత్సరాలైనా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో ఉండడం శోచనీయమన్నారు. ఈ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో శ్రీశైలంలో గానీ, కర్నూలులో గానీ ఏర్పాటు చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోర్డు పై 27వ తేదీ సమావేశంలో ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేకుండా, కేంద్ర జలసంఘం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఎగువనా ఉన్న తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి 90 టీఎంసీ లు ఎత్తిపోసే విధంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును, 30 టిఎంసి లు ఎత్తి పోసే విధంగా డిండి ప్రాజెక్టును నిర్మిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే దిగువ నా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్, వెలిగొండ, హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరునగరి, ఎస్సార్ బీసీ ప్రాజెక్టులకు నీరు అందక 48 లక్షల ఎకరాల సాగు భూమి, బీడు భూమిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల తాగునీటికి కటకట ఏర్పడుతుందని. పరిశ్రమలకు నీరు అందదన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ థార్ ఎడారి అవుతుందని తెల్పి చెప్పారు. కాబట్టి 27వ తేదీ జరగబోయే సమావేశంలో తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున సూచిస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

ఆగని అక్రమ కలప రవాణా..!

- వెదురుకుప్పం నుంచి నిత్యం తరలిస్తున్న వైనం - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలో పలు ప్రాంతాలలో చెట్లు నరికి కలప తరలిస్తున్నారు. పచ్చికాపల్లం, మాంబేడు, మాకమాంబాపురం, వెదురుకుప్పం పరిసర ప్రాంతాల నుంచి కలప ను తిరుపతి, తమిళనాడు కు తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సెలవు దినాల్లో అత్యధికంగా తరలింపు జరుగుతోందని ఇదంతా స్థానిక క్షేత్రస్థాయి అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే అధికార యాంత్రాంగం నిర్లక్ష్యం వల్ల వాల్తా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని చెబుతున్నారు. నిత్యం మండల పరిధి నుంచి సుమారు 20 వాహనాల్లో కలప రవాణా జరుగుతున్నట్లు స్థానిక ప్రజలు అంటున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి

గుడిపాలలో సర్వీస్ రోడ్లలేక ప్రజలకు నానా అవస్థలు

విశాలాంధ్ర-గుడిపాల: బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి గుడిపాల మీదుగా సాగుతున్న నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారికి సంబంధించిన పనులు గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. హైవేకి ఇరువైపులా సర్వీస్ రోడ్ల కోసం కేటాయించిన భూములు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళ్లి, దుకాణాలుగా మారిపోయాయి. దీంతో రహదారి మరింత ఇరుకుగా మారి, వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారింది. ప్రధాన రహదారికి ఇరువైపుల గ్రామాల ప్రజలు, రోజూ హైవేపై ప్రయాణించాల్సి వస్తోంది. సర్వీస్ రోడ్లు లేకపోవడం వల్ల స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నేరుగా హైవేపై నడవాల్సి రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. హైవే పనుల నిర్వహణ బాధ్యతతో ఉన్న అధికారులు సర్వీస్ రోడ్ల నిర్మాణంపై స్పందించకపోవడం స్థానికులలో ఆందోళన రేపుతోంది. ప్రజల ప్రయాణ సౌకర్యం దృష్టిలో ఉంచుకుని, మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకుని సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: అఖిలభారత్ మాల సంఘాల జేఏసీ యువ నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ కె. వి పల్లి మండలం, గర్నిమిట్ట పంచాయతీ, మల్లారవు వాండ్ల పల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళిత లకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళి తులు ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేసి ఆ కాలనీ ఆవరణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గత మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారని, బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులపై బలవంతపు ఫీజుల వసూళ్లపై

తగిన చర్యలు తీసుకోవాలి

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు : ఆర్.టి.ఇ విద్యాహక్కు చట్టం - 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ మదనపల్లి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు పీలేరు మండల విద్యా శాఖ అధికారి అయినటువంటి లోకేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ గత సంవత్సరం విద్యాహక్కు చట్టం (ఆర్.టి.ఇ) - 2009, సెక్షన్ 12(%×%) (సి) ప్రకారం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచితంగా చేరిన విద్యార్థులకు 25% రిజర్వేషన్ కింద అడ్మిషన్లు కల్పించబడ్డాయి అని అయితే, కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టమని వేధిస్తున్నాయి అని తెలియజేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల తీరు ఆర్.టి.ఇ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయి అని అన్నారు. 2009లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ చట్టం లక్షలాది గిరిజన, దళిత, పేద విద్యార్థులకు ఒక వెలుగు చూపింది. కానీ ఇప్పుడు పాఠశాలల యాజమాన్యాల తప్పుదోవ చర్యల వల్ల ఆ లక్ష్యం భగ్నమవుతోంది అని అన్నారు. కావున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అటువంటి పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా నిలవాలని ఎన్.ఎస్.యూ.ఐ తరపున విన్నవించుకున్నట్టు తెలియజేశారు. ఆర్.టి.ఇ కింద అడ్మిషన్ పొందిన విద్యార్థుల పేర్లు గుర్తించి, వారికి ఎటువంటి ఫీజులు విధించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి డిమాండ్ విద్యాశాఖ అధికారుల ను డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధ్యత తప్పిన యాజమాన్యాలపై గుర్తింపు రద్దు చేసే వరకు కఠిన

ఇబ్రహీం సాహెబ్‌కు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పుట్టపర్తి నారాయణ చార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయం నందు రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్‌కు ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు, జింకా సుబ్రమణ్యం, అడ్వకేట్ జగన్, పాఠకులు కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా చదువుల బాబు మాట్లాడుతూ ఇబ్రహీం రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసినంత కాలం నిబద్ధత, నిజాయితీతో కరెక్ట్ సమయానికి బాల బాలికల గ్రంథాలయాన్ని పిర్వహించేవారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో కష్టపడి నిర్వహించేవారని అందువలన రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంకు మంచి పేరు ప్రతిష్టలు రావడం జరిగిందని అన్నారు. జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆయన రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసినంత కాలం ఎంతో నిజాయితీగా కరెక్టుగా విధులు నిర్వహించేవారని ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారిణి టి.తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిప్సం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర- పీలేరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేరుశనగ పండిస్తున్న రైతులకు జిప్సం సబ్సిడీ రూపంలో ఇచ్చి ఆదుకోవాలని అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోధిషావలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడును కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్లో సుమారు 120 లక్షల ఎకరాల్లో (46 లక్షల హెక్టార్లలో) వేరుశనగ సాగుతోందని అన్నమయ్య జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో (48 వేల హెక్టార్లలో సాగుతోందని గడిచిన కొన్ని సంవత్సరాలలో ఖరీఫ్ సీజన్లో వాతావరణ మార్పుల వలన ఆశించినంత దిగుబడి రాకపోవడమే కాకుండా నాణ్యమైన పంట రైతులకు అందడం లేదని అన్నారు. కావున ఈ సంవత్సరంలోనైనా రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీపై జిప్సం అందించి రైతులను ఆదుకోవాలని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషా వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

నిబంధనలకు లోబడే గాయత్రి స్టోన్ క్రషర్స్ నిర్వహణ

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రభుత్వ నిబంధనలకు లోబడే గాయత్రి క్రషర్స్ నిర్వహిస్తున్నామని గాయత్రి గ్రూప్స్ కంపెనీ డైరెక్టర్ జబ్బల శ్రీ సాయి స్పష్టం చేశారు. ఆదివారం టిడ్కో కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 లో అప్పటి మదనపల్లె తహసిల్దార్ 3.5 ఎకరాలలో జబ్బల మీనా, జబ్బల శ్రీనివాసుల పేరిట గాయత్రి స్టోన్ క్రషర్స్ నిర్వహణకు అనుమతులు ఇచ్చారన్నారు. అప్పటి నుండి తాము క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకుంటూ క్రషర్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ ఇందుకు ఎన్ఓసీ సైతం ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా మూడు నెలల కిందట 2029 వరకు రెన్యువల్ చేసిన పత్రాలను పాత్రికేయుల ముందు ఉంచారు. అయితే జూన్ 10న అర్ధరాత్రి కొంతమంది దుండగులు క్వారీలోకి ప్రవేశించి గాయత్రి కంపెనీకి చెందిన వాహనాలను ధ్వంసం చేసి, సిబ్బందిపై దాడి చేశారన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, మదనపల్లి డి.ఎస్.పి, తాలూకా సిఐలకు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. పోతబోలు గ్రామ పరిధిలో రిసార్ట్, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 7.5 ఎకరాల భూమి చేయగా ఆక్రమణ అంటూ దుష్ప్రచారం చేశారన్నారు. ఈ క్రమంలో తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్ఓ స్థలాన్ని సందర్శించి, ఆక్రమణ జరగలేదని తేల్చారన్నారు. ఇప్పటికైనా జబ్బల శ్రీనివాసులు కుటుంబంపై, గాయత్రి గ్రూప్స్ ఆఫ్ కంపెనీపై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జబ్బల కుటుంబం, గాయత్రి గ్రూప్స్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- రామసముద్రం: రామసముద్రం మండలంలోని చెంబకూరు పంచాయతీ బలిజపల్లె శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది గుర్తు తెలియని వాహనం ఢీకొని దిగువపల్లె కు చెందిన ఎం.లక్ష్మీనరసమ్మ(65) మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు చంబకూరు పంచాయతీ, బలిజపల్లి ఏసీ గోడౌన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని దిగువపల్లె కు చెందిననారాయణస్వామి భార్య లక్ష్మీనరసమ్మ (65) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన కృష్ణమ్మ(74), శ్రీనివాసులు(58) కు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులను మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి రుయాకు తీసుకు వెళ్లారు. శ్రీనివాసులును మెరుగైన వైద్యం కోసం వేలూరు తరలించిన కుటుంబ సభ్యులు తెలిపారు మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతురాలి కుమారుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఈ నెల ఆఖరికి కమిటీలను పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రామ, మండల, పట్టణ స్థాయి కమిటీలను జూన్ ఆఖరి కల్లా పూర్తి చేస్తాం అని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల ఆవరణంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని బూత్ స్థాయి కమిటీలు మరియు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్, సాంబశివారెడ్డి, రాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఈ నెల ఆఖరి కల్లా కమిటీలు పూర్తి చేస్తాం అని ఆశావహులు తమ పేర్లను రెండు రోజులలో అందజేయాలని అన్నారు. నియోజకవర్గ అబ్జర్వర్ ప్రసాద్ మాట్లాడుతూ కమిటీలో సభ్యులుగా పొందాలంటే ముందుగా కుటుంబ సాధికార సదన్‌లో సభ్యులుగా ఉండాలన్నారు. కమిటీలో ఎవరయితే ఉండాలనుకుంటారో వారు పూర్తి స్థాయిలో పని చేయాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సంధర్భంగా పాతర్ల చేసే విధి విధానాలు, ప్రతిపక్షాల విమర్శలు తిప్పి కొట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, బచ్చల ప్రతాప్, పుల్లయ్య, కుతుబుద్దీన్, ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యమే ప్రొద్దుటూరుకు శాపం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పాలకుల నిర్లక్ష్యం మూలంగా ప్రొద్దుటూరు ప్రాంతంలో ఒక్క పరిశ్రమ నెలకొల్పడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. సీపీఐ 22వ పట్టణ మహాసభల సందర్భంగా గాంధీరోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పసిడిపురి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపను ఏ ఒక్క పరిశ్రమను ఏ ఒక్క పాలకుడు కృషి చేయలేదని పర్యావసానంగా ఇక్కడ యువత బెంగుళూరు, చెన్నై, కువైట్ అంటూ వలసలు వెళ్లిపోతున్నారని అన్నారు. పాలకేంద్రం, కాటన్ మిల్లు మూతపడి 30ఏళ్ళ దాటిన వీటిని తెరిపించాలనే చిత్తశుద్ధి గాని నూతన పరిశ్రమ ఏర్పాటుచేసే ఆలోచన గాని పాలకులు ఎందుకు ఆలోచించటేదని ఆయన ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ ఐటీ రంగానికి రాష్ట్రంలో ద్వారాలు తెరిచామన్న మాటలు నిజం చేయాలంటే కడప జిల్లాలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటుచేయాలన్నారు. సూపర్ సిక్స్‌పథకాల్లో తల్లికి వందనం అమలులో కోతలేంటో ఈ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎప్పుడు చెల్లిస్తారని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల ముందర ఓట్ల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం అరకొర పథకాలు విడుదల చేస్తారా అని ప్రశ్నించారు. మహానాడులో పది రోజుల్లో కడప ఉక్కు పరిశ్రమకు శంఖుస్థాపన చేస్తానని నమ్మించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20రోజులు దాటిన ఎందుకు నిధులు కేటాయింపు సత్వర పనులను చేపట్టడం లేదని కేవలం కడప జిల్లాలో మహానాడు కాబట్టి ప్రజలను మాయమాటలతో మోసగించాలనుకుంటున్నారా అని కడప జిల్లా ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన తీర్పు చెప్తారని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి నుండి 21మంది ఉద్యోగ సిబ్బంది ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయారని కానీ ట్రాన్స్‌ఫర్‌లో తిరిగి ప్రొద్దుటూరుకు వచ్చిన వారు 8మంది మాత్రమేనని అంటే పుర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను దూరం చేసే కుట్ర కాదా అని ఆయన అన్నారు. మోడి జపం చేసే కూటమి ప్రభుత్వం స్పెషల్ స్టేటస్‌కు ఒత్తిడి ఎందుకు చేయడం లేదని మీ రాజకీయ ప్రయోజనాలకు ఈ ప్రాంత వాసులు బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటును ఎప్పుడు చేస్తారో అధికార పార్టీ ప్రజలకు తెలపాలని లేనిపక్షంలో ప్రొద్దుటూరు సమగ్ర అభివృద్ధికై పోరాటాలకు సిద్ధం అవుతామని వారు హెచ్చరించారు. అనంతరం పెన్నానగర్ లోని పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు రామకృష్ణ ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రతినిధుల సభలో పట్టణ నూతన కార్యదర్శిగా పి.సుబ్బరాయుడుతో పాటు కౌన్సిల్ సభ్యులుగా జి.రామకృష్ణ, డి.శివారెడ్డి,చంద్రశేఖర్, దేవరశెట్టి నరసింహా, మచ్చ శ్రీను, హరి, ప్రమీల, సుజాత, దస్తగిరి, పీటర్, చైతన్య, మద్దిలేటి, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, మధులను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, జిల్లా సమితి సభ్యులు మిడుతూరు ప్రసాద్. డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి ఇమ్మాన్యుయల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్రులది

జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్రులదని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు అవలంబించని ధోరణి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రౌడీయిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషిస్తూ గంజా స్మగ్లర్లని రౌడీ మూకలని హత్యలు మానభంగాలు చేసే సంఘవిద్రోహశక్తుల్ని ప్రోత్సహిస్తూ వాళ్ళని రాజకీయంగా ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసేకి ప్రయత్నిస్తున్న జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల పైన ఉందన్నారు. మొన్న పల్నాడులో జగన్మోహన్ రెడ్డి పరామర్శ అనే కారణంతో బల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించి ఆ కార్యక్రమంలో తన సొంత కారు కింద ఒక వ్యక్తిని తల పగిలే విధంగా అతని మరణానికి కారణమై కనీసం వాళ్ళని పట్టించుకోకుండా అతని చావుకు వీళ్లకు కారణం లేనట్టు తప్పించుకొని ఆ కార్యక్రమం సక్సెస్ అయిందని ప్రజల్లో ప్రూవ్ చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ప్రవర్తించారే తప్ప కనీసం అతని జగన్మోహన్ రెడ్డి సొంత కారు కింద పడి ఒక వ్యక్తి మరణం చెందితే కనీసం వారిని పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వ్యక్తి తన తండ్రి చనిపోయినప్పుడు బాధతో మరణించారని కొన్ని వందల మందిని ఐదు సంవత్సరాల పాటు ఓదార్పు యాత్ర పేరుతో పరామర్శించిన సంగతి మనందరికీ తెలిసిందే అలాంటి వ్యక్తి ఈరోజు అతని కారు కింద పడి ఒక అమాయకం ప్రాణం కోల్పోతే దాన్ని ఈరోజు పరామర్శించిన పాపాన పోలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి పైగా స్మగ్లర్లకు వత్తాసు పలుకుతాడు మానభంగాలు హత్యలు చేసే రౌడీలకు వత్తాసు పలుకుతాడు మేము అధికారం లోకి వస్తే నరుకుతామని మాట్లాడే ఉన్మాదులకు సపోర్ట్ చేస్తూ జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్ ఇస్తాడు ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి దేశానికి మరీ ముఖ్యంగా మన భారత దేశ రాజ్యాంగానికి ముప్పు ఇకనైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చిన వీళ్ళకి బుద్ధి రాకపోగా మరింత విపరీత బుద్ధులు మరింత దాడి చేసే తత్వం వస్తుందన్నారు. ప్రజలందరూ గమనించాలి వైఎస్ఆర్సిపి కి వచ్చే ఎన్నికల్లో గాని ఏ ఎన్నికల్లో గాని మద్దతు ఇవ్వకుండా వైఎస్ఆర్సిపి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి పారదోయాల్సిన అవసరం ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలి అని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు అమర్ నారాయణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు సునీత, మాలతి రమేష్, నగీన, రమణారెడ్డి, చిరంజీవి, రమణ, రెడ్డి ప్రసాద్, రమేష్, యువ నాయకులు దేవేంద్ర ,మనోజ్, నాగేంద్ర పాల్గొన్నారు.

టీటీడీకి ఏసి బస్సు విరాళం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రఖ్యాత ఆటో మొబైల్ కంపెనీ, అశోక్ లేలాండ్ టిటిడికి ఒక 41-సీటర్ ఏసి బస్సును ఆదివారం నాడు విరాళంగా అందించింది. సుమారు రూ. 35 లక్షల విలువైన ఈ బస్సును అశోక్ లేలాండ్ ఎం అండ్ హెచ్‌సివి అధ్యక్షుడు సంజీవ్ కుమార్ శ్రీవారి ఆలయం ముందు టిటిడికి అందజేశారు. సాధారణంగా ప్రతి ఏడాది అశోక్ లేలాండ్ కంపెనీ వారు టిటిడికి ఒక ఆటోమొబైల్ వాహనాన్ని విరాళంగా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, తిరుమల డిపో డిఐ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, సూపరింటెండెంట్ రమేష్, తిరుపతి జిల్లా న్యాయమూర్తి కోటేశ్వరరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ అలివేలుమంగాపురం శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తన అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు.

నేడు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో సోమవారం సాయంత్రం వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర వేదిక్ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్సీ, ఎమ్మెస్సీ అగ్రికల్చర్, అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థులు, పరిశోధన విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన వారికి, క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నారని ఆయన తెలిపారు.

మంగసముద్రం హౌసింగ్ కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: మంగసముద్రం హౌసింగ్ కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. మంగసముద్రం హౌసింగ్ కాలనీశాఖ సమావేశం శాఖ కార్యదర్శి కె.రమాదేవి అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ లెనిన్ నగర్, మంగసముద్రం హౌసింగ్ కాలనీలో క్రింద కాలనీ, పై కాలనీ లు ఏర్పాటు అయి సుమారు 42 సంవత్సరాలు కావస్తున్న ఈ రోజుకి కూడా మురికి కాలువ లేక ప్రజలు ఇండ్ల పక్కనే గుంతలు లో మురికి నీళ్లు నిల్వ ఉండడం వల్ల దుర్గంధపూరితంగా మురికి నీళ్లు తయారై దోమలు చేరడంతో చిన్నారులకు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు, లెనిన్ నగర్ మంగసముద్రం హౌసింగ్ కాలనీ పూర్తిగా మురికివాడ ఉన్నందున దోమల మందును వెంటనే వెదజల్లడానికి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, చాలా వీధుల్లో సిమెంట్ రోడ్లు లేక వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మంగసముద్రం హౌసింగ్ కాలనీ క్రింద కాలనీ, పై కాలనీ లకు పొట్టి శ్రీరాములు కాలనీ అని నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా అర్హత గల ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కే.మణి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, శాఖ కార్యదర్శి కె.రమాదేవి, నాయకులు లత రెడ్డి, సుజాత, హేమలత, చిట్టిబాబు, సుశీల, కవిత మార్గ బందు తదితరులు పాల్గొన్నారు.

జీతాల మంజూరులో సమస్యలు తలెత్తకుండా చూడాలి

ఎస్.టి.యు

విశాలాంధ్ర-చిత్తూరు: టీచరు పోస్టుల సర్దుబాటు, బదిలీలు, పదోన్నతులు జరిగిన నేపథ్యంలో జీతాల బిల్లుల మంజూరులో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా క్యాడర్ స్ట్రెంగ్త్ వివరాలను ఖజానా శాఖకు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంరాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ కోరారు. ఆదివారం చిత్తూరులో జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మిని కలిసి ఒక లేఖను అందజేశారు. అన్ని పాఠశాలల్లో టీచరు పోస్టుల తాజా వివరాలు,అన్ని స్థాయిలలో ఖజానా శాఖకు అందాల్సి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. సకాలంలో జీతాల బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఇటీవల బదిలీలలో వివిధ కారణాలచేత నష్టపోయిన టీచర్లకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిఈఓ మాట్లాడుతూ, క్యాడర్ స్ట్రెంగ్త్ వివరాలు సకాలంలో అందించేందుకు, పూర్తి చర్యలు చేపట్టామని తెలిపారు. ఆ ప్రక్రియలో సిబ్బంది నిమగ్నం అయ్యారని తెలిపారు. ఇటీవలి బదిలీ కౌన్సిలింగ్ ప్రక్రియకు సంబంధించి వచ్చిన అన్ని గ్రీవెన్స్ ను క్రోడీకరించి ఉన్నతాధికారులకు పంపామని తెలిపారు. ఉన్నతాధికారుల నుండి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి పులివర్తి నాని చర్యలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం లోని దామల చెరువు గ్రామ పంచాయతీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చెందిన శాసనసభ్యులు పులివర్తి నాని ఆదివారం చర్యలు చేపట్టారు. పులివర్తి నాని దామల చెరువు గ్రామపంచాయతీ కుక్కల పల్లి గ్రామంలో పర్యటిస్తున్నగా తమ గ్రామంలో తాగునీటి సమస్య నెలకొందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన పులివర్తి నాని అధికారులతో మాట్లాడారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్తగా త్రాగు నీటి బోరుకు ప్రతిపాదన సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. తమ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన పులివర్తి నానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ విధులకు డుమ్మా..?

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ విధులకు డుమ్మా కొడుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా నెలలపాటు విధులు సక్రమంగా హాజరు కాకుండా ఉన్న విషయమై మూడు సార్లు మెమోలు జారీచేసామని మండల అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ సంక్షేమాలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,పింఛన్లు తదితర లబ్ధిదారులు సచివాలయానికి పోటెత్తుతున్న క్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ అందుబాటులో లేకపోవడం తో మండిపడుతున్నారు. పలుమార్లు మండల అధికారులకు ఫిర్యాదు చేసినా మెమోలు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వచ్చిపడుతున్నాయి. అతని హాజరు పరిశీలిస్తే అతని విధుల నిర్వహణ తెలుస్తుందని వాపోతున్నారు. ఉదయం హాజరు రిజిస్టర్ లో సంతకం చేసి తర్వాత కనపడరని సహ ఉద్యోగులు చెబుతున్నారు. ఇదే విషయమై ఎంపిడిఓ పురుషోత్తం మాట్లాడుతూ గతంలో కూడా మెమోలు జారీ చేశామని, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని వివరించారు.

శిల్పారామంలో అలరించిన నృత్య, సంగీత ప్రదర్శనలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నాట్యాచార్యులు సౌందరవల్లి గిరిధరన్(భరతనాట్యం), ముకుందరాజన్ (వోకల్ సంగీతం) చెన్నై, తిరునిన్రావూరు శ్రీ పరిమళ రవిరాఘవన్ నాట్యాలయ వారు చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పుష్పాంజలి అంటూ సాగే ఈ పాటతో మొదలై తాండవ గణపతి, గణపతి సరస్వతి స్లోగమ్, కురు ఒంద్రం ఇల్లం, మహాలక్ష్మి కౌతువం, మాదు మేఖకుం, అజగణ పళని మల్లె, ఎన్ పులి కొందేరయా తదితర పాటలకు కళాకారులు దివ్యశ్రీ, ధన్యశ్రీ, ప్రగతి, హరిప్రియ, నేహ, తమిళ రాశి, కాయల, ఇన్య, రమ్యశ్రీ, హర్షదా, నక్షిత, మృదుల, రోషిణి, నందన, లక్ష్మీ, నివాసిని, ఆర్న, రదిక్ష, హర్షవర్ధిని, కాశీని, సత్య, వనిష్క, సంపత్, ఐశ్వర్య, దివ్య దర్శిని, మృదుల తదితరులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లను శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పర్యవేక్షించారు. అనంతరం పరిపాలన అధికారి సుధాకర్ కళాకారులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో నృత్య శిక్షకురాలు సౌందరవల్లి గిరిధరన్, ముకుంద రాజన్, ఏఈ రాధాకృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.